# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక





## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 270 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు

- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు
- 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది
- దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది
- దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు
- గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు

# ఉచిత కరెంటు దేశానికి ఆదర్శం



ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్.. ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?

కరీంనగర్‌లో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

కేంద్రంలో ప్రభుత్వం కోల్పోయినా మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని వెల్లడి

బీఆర్ఎస్, బీజేపీ బంధం ఫెవికాల్ అని ప్రశ్నించిన ముఖ్యమంత్రి

పాలమూరు


పాలమూరు జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రచారానికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాని సహా దేశం మొత్తం నేతలను తీసుకురండని హితవు పిలికారు. బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? అడిగారు. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తామని సవాల్ విసిరారు.కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధిపనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ ఈ గడ్డపై నుంచి మాట ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీలో పార్టీ కోల్పోయినా, తెలంగాణలో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా మాట తప్పలేదని, కేంద్రంలో ప్రభుత్వం కోల్పోయినా మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని, తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించిందని అన్నారు. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారని, పదేళ్లలో పేదలకు రెండు - మిగతా3లో



## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

- అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన
- సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చా
- ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు
- 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది

## గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట



సింగిల్ జడ్జి తీర్పు రద్దు

గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట

గ్రూప్-1 నియామకాలపై సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సీజే ధర్మాసనం

ఎవరెన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామన్న సీఎం

హైదరాబాద్

గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఇవాళ భారీ ఊరట లభించింది. నియామకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్ మూల్యాంకనం చేయాలని గతంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభుత్వం నియామక పత్రాలను అందజేసింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో




## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

# మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ బెడద

- ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్
- పురపాలక ఎన్నికల్లో పార్టీలకు రెబల్స్ టెన్షన్
- బుజ్జగింపులు ఫలించకపోవడంతో పలువురు పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల ప్రచారం
- గెలుపోటములు తారుమారవుతాయని అభ్యర్థుల ఆందోళన



హైదరాబాద్

తెలంగాణలో ఎక్కడ చూసిన పురపాలక ఎన్నికల సందడి నెల కొంది. పురపోరులో అసమ్మతి సెగలు మాత్రం ఆరడం లేదు. నామినేషన్ల ముందు నుంచి పలు పార్టీలు చేస్తున్న బుజ్జగింపులు ఫలించకపోవడంతో పలువురు పార్టీకి వ్యతిరేకంగా బరిలో నిలిచి(రెబల్స్) ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చాలా వార్డుల్లో తిరుగుబాటు అభ్యర్థులతో ఇబ్బందికర పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల హెచ్చరికలు ఫలించకపోవడంతో వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. అయినప్పటికీ పరిస్థితుల్లో - మిగతా3లో




## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన


- పీయూష్ గోయల్
- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

## మరో రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు

- అప్పుడు మిగిలిన పనులు చేసుకుందాం
- గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు
- మనల్ని బాగా చూసుకునే వారికి ఓటు వేయాలని పిలుపు
- ధైర్యం ఉంటే అభివృద్ధిలో కేసీఆర్‌తో పోటీ పడాలని ముఖ్యమంత్రికి సవాల్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో రెండేళ్లలో మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఏమీ చేయరని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, మనల్ని బాగా చూసుకునే వారికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు పందులతో ఉన్న గజ్వేల్ ఆసుపత్రి కేసీఆర్ వచ్చాక ఎలా అయిందో అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది కానీ - మిగతా3లో



# కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు

**ఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా.. విపక్ష పార్టీల ఎంపీలు నిరసనతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే కూడా లేచి నిలబడి నిరసనలు తెలిపారు. దీంతో, మోదీ... వయసు రీత్యా ఖర్గే కూర్చుని నిరసనలు చేపట్టొచ్చని మోదీ అన్నారు. అనంతరం, రాజ్యసభ నుంచి విపక్ష నేతలు వాకౌట్ చేశారు. ముందు నన్ను మాట్లాడనివ్వాలంటూ విపక్షాలకు ప్రధాని మోదీ సూచించారు. మరోవైపు.. రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు. దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఒక విజన్ లేదు. ఎన్డీయే హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. మా హయాంలో అనేక సంస్కరణలు చేపట్టాం.

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో



విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి ఒక ఆలోచనా విధానంగానీ, దూరదృష్టి గానీ, ఎలాంటి ప్రణాళిక గానీ లేవని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని సమాధానం ఇచ్చారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీరుపైనా మండిపడ్డారు. తాను ప్రసంగిస్తున్న సమయంలో ఖర్గే సహా విపక్ష నేతలు నినాదాలు చేయడంతో ప్రధాని మోదీ ఈ విధంగా స్పందించారు. ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకించిన విపక్ష సభ్యులు.. దేశంలో నియంతృత్వం నడవదంటూ నినాదాలు చేశారు. సభ్యుల నిరసన మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగం కొనసాగించారు. ఈ క్రమంలోనే విపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు తెలిసిందని స్పీకర్ ఓంబిర్లా పేర్కొన్నారు. విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధాని మోదీని సభకు రావొద్దని తానే సూచించానని ఆయన చెప్పారు. కాగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

భారత్ తొమ్మిది దేశాల్లో ట్రేడ్ డీల్ చేసుకుంది. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొవడానికి దేశం సిద్దంగా ఉంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇటీవలి కాలంలో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. 27 దేశాలు, ఈయూతో అనేక ఒప్పందాలు చేసుకున్నాం' అని చెప్పుకొచ్చారు.

రాష్ట్రపతిని విపక్షాలు దారుణంగా అవమానించారు. దేశ అత్యున్నత పదవిని విపక్షాలు అవమానించాయి. దేశ అత్యున్నత పదవిని, రాజ్యాంగాన్ని, ఆదివాసీలను అవమానించారు. లోక్‌సభలో విపక్షాల ప్రవర్తన నన్నెంతో బాధపెట్టింది. స్పీకర్ కుర్చీలో కూర్చున్న దళితులను విపక్షాలు అవమానించాయి. అసోం ప్రజలు ఈ అవమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. కాంగ్రెస్ యువరాజు ఓ ఎంపీని ద్రోహి అన్నారు. అతనికి గర్వం తలకెక్కింది. కాంగ్రెస్ నుంచి ఎంతో మంది పార్టీని వీడారు. బిట్టు సిక్కు కావడంతో అతడిని అవమానించారు. సిక్కుల పట్ల ఎంత ద్వేషం ఉందో వారి మాటల్లో కనిపించింది అని మండిపడ్డారు.

# భారత్‌కు అమెరికా బంపరాఫర్

**ఢిల్లీ:** భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా అమెరికాతో జరిగిన ట్రేడ్ డీల్‌లో రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను నిలిపివేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిఫలంగా అమెరికా.. భారత్‌కు విధించే ప్రతీకార పన్నును 18 శాతం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు. అదే సమయంలో అమెరికా నుంచి భారత్ సైతం 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతిక ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రకటనపై వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సైతం స్పష్టత ఇచ్చారు. సీనియర్ అమెరికా అధికారులు వచ్చే వారం ఢిల్లీలో ఒప్పందంపై సంతకం చేయడానికి రానున్నట్లు చెప్పారు. కాగా, ఈ ఫిబ్రవరి 3న భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం తుది రూపం దాల్చింది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా భారతీయ వస్తువులపై విధిస్తున్న సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను



తగ్గించి, భారత ఎగుమతులకు కొత్త అవకాశాలు కలిగేందుకు దోహదం చేయనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 20 ఏళ్ల అమ్మాయి ప్రెగ్నెన్సీ కేసులో 17 మందికి డీఎన్ఏ పరీక్ష..

# పాజిటివ్‌గా తేలిన తండ్రి శ్యాంపిల్

**ముంబై:** ముంబైలో జరిగిన ఓ గ్యాంగ్ రేప్ ఘటన .. షాకింగ్ విషయాలను బయటపెట్టింది. గ్యాంగ్‌రేప్‌కు గురైన 20 ఏళ్ల మానసిక దివ్యాంగురాలి కేసులో అనూహ్యామైన కోణం బయటపడింది. గర్భం దాల్చిన ఆ అమ్మాయితో సన్నిహితంగా ఉన్న 17 మందికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. అయితే ఆ రిపోర్టులో ఆ అమ్మాయి తండ్రే పాజిటివ్‌గా తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో కఫే పరేడ్ పోలీసులు తండ్రిని అరెస్టు చేశారు. పోలీసుల ప్రకారం.. గత ఏడాది అక్టోబర్‌లో కామా అండ్ ఆల్బలెస్ ఆస్పత్రి పోలీసు స్టేషన్‌కు ఓ ఫోన్‌కాల్ వచ్చింది. 20 ఏళ్ల మానసిక దివ్యాంగురాలు తమ ఆస్పత్రిలో ఉన్నట్లు పేర్కొన్నారు. కడుపు నొప్పితో ఉన్న ఆమెను .. అయిదు నెలల ప్రెగ్నెంట్‌గా గుర్తించారు. అయితే ఆ అమ్మాయిని అనేక మంది లైంగికంగా వాడుకున్నట్లు తెలిసింది. సరైన రీతిలో మాటలు రాకపోవడంతో.. పోలీసులు ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఆమెతో పరిచయం ఉన్న 16 మంది నుంచి డీఎన్ఏ శ్యాంపిళ్లను సేకరించారు. దాంట్లో తండ్రి, కుటుంబభ్యులు, పొరుగింటోళ్లు ఉన్నారు. ఆ




మహిళ ప్రెగ్నెన్సీని పోలీసులు టర్మినేట్ చేశారు. ఆమె గర్భస్త పిండం నుంచి డీఎన్ఏను సేకరించారు. కలినా ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపారు. జనవరి 27వ తేదీ రిపోర్టు వచ్చింది. తండ్రి నుంచి సేకరించిన డీఎన్ఏతో బాధిత వ్యక్తి పిండం నుంచి సేకరించిన డీఎన్ఏ శ్యాంపిళ్లు మ్యాచ్ అయినట్లు గుర్తించారు. ఆ నివేదిక ఆధారంగా తండ్రిని అరెస్టు చేశారు. ఇదే కేసులో కఫే పరేడ్ మురికివాడకు చెందిన ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. వారిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కానీ ఇప్పుడు డీఎన్ఏ శ్యాంపిళ్లతో తండ్రి పాత్ర తేలినట్లు పోలీసులు వెల్లడించారు. భయం వల్ల బాధితురాలు తన తండ్రి పేరు చెప్పలేదని పోలీసులు తెలిపారు. అయితే ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్ల సమయంలో ఆమె కొన్ని విషయాలు చెప్పిందన్నారు. తండ్రి కూడా తనను లైంగికంగా వేధించినట్లు పేర్కొందన్నారు. అనేక రకాల థెరపీలు ఇచ్చి .. బాధితురాలు మాట్లాడేటట్లు చేశామన్నారు


# భారీ ట్రాఫిక్ జామ్.. 33 గంటల తర్వాత..

**ముంబై:** మహారాష్ట్రలోని ముంబై–పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై 33 గంటలుగా కొనసాగుతున్న భారీ ట్రాఫిక్ జామ్ ఎట్టకేలకు గురువారం ఉదయం క్లియర్ అయ్యింది. మంగళవారం సాయంత్రం ఖండాలా ఘాట్ సెక్షన్‌లో గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. వేల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గురువారం తెల్లవారుజామున 1:46 గంటల ప్రాంతంలో ఆదోషి టన్నెల్ సమీపంలో ప్రమాదానికి గురైన ట్యాంకర్‌ను తొలగించడంతో ముంబై వైపు వెళ్లే మార్గంలో రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో అతివేగంతో వస్తున్న ప్రొపిలీన్ గ్యాస్ ట్యాంకర్ అదుపుతప్పి ఘాట్ రోడ్డులో బోల్తా పడింది. అత్యంత ప్రమాదకరమైన, మండే స్వభావం గల గ్యాస్ కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు వెంటనే ట్రాఫిక్‌ను నిలిపివేశారు. బుధవారం రోజంతా ట్యాంకర్‌లోని గ్యాస్‌ను మరో వాహనంలోకి మార్చే ప్రక్రియ కొనసాగింది. హెవీ డ్యూటీ క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను రోడ్డుపై నుండి తొలగించిన తర్వాతే వాహనాల రాకపోకలకు లైన్ క్లియర్ అయిందని మహారాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్‌డీసీ) అధికారులు వెల్లడించారు. సుమారు 90 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. సుమారు 20 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఆహారం, తాగునీరు తదితర సదుపాయాలు లేక గంటల తరబడి వాహనాల్లోనే చిక్కుకుపోయారు. కొందరు పారిశ్రామికవేత్తలు ట్రాఫిక్ నుండి తప్పించుకునేందుకు హెలికాప్టర్లను ఆశ్రయించగా, సామాన్య ప్రయాణికులు మాత్రం



ఎముకలు కొరికే చలిలో రోడ్డుపైనే కాలం గడపాల్సి వచ్చింది. ఈ భారీ ట్రాఫిక్ అంతరాయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని కోరారు. ప్రస్తుతం ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ, ఘాట్ సెక్షన్‌లో వాహనాల రద్దీ నెమ్మదిగా సర్దుకుంటోందని హైవే పోలీసులు తెలిపారు.

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీలు కుట్రతోనే ప్రధాని మోదీ సీటును చుట్టుముట్టారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆరోపించారు. అందుకే ఆయన భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చానని చెప్పారు. దీంతో ప్రసంగాన్ని మోదీ రద్దు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని మోదీ లోక్‌సభలో బుధవారం ప్రసంగించాల్సి ఉన్నది. అయితే దీనికి ముందు సభలో గందరగోళం చెలరేగింది. ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ వాయిదా పడింది. కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సంఘటనపై సభలో గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపీలు తన చైర్‌ను చుట్టుముట్టి దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించవచ్చని తనకు ముందే సమాచారం ఉన్నట్లు తెలిపారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది. అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ గౌరవానికి తీవ్ర నష్టం కలిగించి ఉండేది. అందుకే ప్రధానమంత్రిని పార్లమెంటుకు రావద్దని నేను కోరా' అని అన్నారు. మరోవైపు రాజకీయ విభేదాలను స్పీకర్ కార్యాలయం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. లోక్‌సభలో బుధవారం జరిగిన సంఘటన పార్లమెంటు చరిత్రలో ఒక మాయని మచ్చ అని అన్నారు.

## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత



మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్ఖె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, కనీసం 10 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్–హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు. ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కోంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది. మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే. అనంతరం ట్రంప్ "భారతదేశానికి చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి" అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

# పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి






జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ.,ఎ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం,ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు మూత్రశాలలు లైటింగ్,ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని,గర్భిణీ స్త్రీలు బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని,మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు.పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని,అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్ మంచిర్యాల నగర పాలక సంస్థ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సిహెచ్. అనితాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి





**మేడ్చల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిలిపూర్ వార్డు లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్సీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుందని,రూ.1 కోటి 50 లక్షల నిధులు వార్డుకి కేటాయించామన్నారు.ఎమ్మెల్యే మల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రజల కోసం సమస్యలపై అసెంబ్లీలో ఎప్పుడైనా మాట్లాడటం జరిగిందా? సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తాం. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పాలనలో దోచుకుంది తప్ప ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఇక్కడి గ్రామాలలో నీటి సమస్యను పట్టించుకోకుండా తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని కోట్ల రూపాయల అప్పుల పాలు చేసి అభివృద్ధిని మరిచిందని అన్నారు.ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ జయ కేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులందరూ సమిష్టి కృషితో అభ్యర్థుల గెలుపునకై కృషి చేయాలని సూచించారు.

# 21వ వార్డు అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం







**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ అబివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్ అన్నారు.పట్టణం లోని 21వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జంగం కళను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థికే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.రాష్ట్ర కార్మిక గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో 21వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల కనకయ్య,కుదిరే రామస్వామి,భూపెల్లి రాయమల్లు విజయగిరి కృష్ణమూర్తి, మల్లేష్,మజ్జి సీత,కామెర పద్మ, ఈదునూరి శశికళ,తదితరులు పాల్గొన్నారు.

## 33 వ వార్డు బిజెపితో పార్టీతోనే అభివృద్ధి

## బిజెపి అభ్యర్ధి బచ్చు సౌజన్యరాం.

**వనపర్తి :** వనపర్తి పట్టణంలో ఉన్న కన్నాకాపరమేశ్వరి గుడిని కూల్చడానికి వచ్చిన నాయకులు ఏ విధంగా ఓట్లడుగుతారు.-బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్వనపర్తి మున్సిపాలిటీ లోని 33 వార్డు వల్లబ్ నగర్ బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డు పర్యటన చేసి ప్రజలను బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి వచ్చి పని చేస్తా అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుంది అని బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ అన్నారు. కాంగ్రెస్ కల్లిబల్లి మాటలు విని వారి మాటలకు ఓటు వేస్తే వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్కు పని చేయాలి గతంలో కూడా ఒకసారి అనుభవం అయింది వారు కాంగ్రెస్ వారు గేటు దగ్గర కూడా రానివ్వరు. ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ఈ దేశంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను, భారత దేశ అభివృద్ధిని తెలియ పరచుకుంటూ ఇంటికి ప్రతి ఇంటికి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. దేశం బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రాబోయే కాలం భారతదేశం మొత్తం బిజెపి కమలం విశ్వసిస్తుందని కాంగ్రెస్ చేసిన మోసపూరిత కుట్రలను తిప్పి కొట్టాలని డబ్బు బలంతో ముందరికి కొస్తున్న అధికార దహనంతోనా ఆరు గారెంటీ అమ్ములు అవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేసుకోవడానికి వస్తుంది కాబట్టి ప్రజలకు తెలియజేసి వారికి నమ్మొద్దని వారి మాటలు నమ్మొద్దని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఒక్కమాట ఒక్కటి కూడా నిజం లేదు కాబట్టి బీజెపి వారికి అవకాశం ఇవ్వకండి బిజెపి బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వుకు ఓటేసి గెలిపించండి అని కోరడం జరిగింది. ప్రజలు కూడా ప్రతి ఒక్కరు ఆదరణతో బిజెపి తప్పకుండా ఓటు వేస్తామని మాట ఇవ్వడం జరుగుతుంది. బిజెపికి ఓటు వేస్తే ప్రశాంతంగా ఉంటామని ప్రజలే తెలియజేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ బెడద

-మొదటిపేజీ తరువాయి

మార్పు లేదు. వారి కారణంగా పలుచోట్ల తమ గెలుపోటములు తారుమారయ్యే అవకాశం ఉందని పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

**ససేమిరా అనడంతో :** టికెట్ల కేటాయింపు నుంచి మొదలైన వివాదాలు, నామినేషన్ల ఉపసంహరణ నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. పలుచోట్ల బీ-ఫాంలు చేతికందని ఆశావాహూలు తమ పార్టీ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల ఇవి తారస్థాయికి చేరి ఆత్మహత్యలు చేసుకుంటామనే స్థాయి వరకు వెళ్లింది. వివిధ సమీకరణలు, అభ్యర్థులకున్న పట్టును అంచనావేసి బీ-ఫాంలను ఇచ్చారు. టికెట్ రానివారిలో చాలామంది అప్పటికే ఎన్నికల ప్రచారంలోకి దిగడం, ఎన్నికల షెడ్యూల్ నుంచి వార్డుల్లో పర్యటిస్తూ పోటీలో ఉంటామని ప్రజలను కలవడంతో నామినేషన్ల ఉపసంహరణలకు వారు ససేమిరా అన్నారు.

**పలు ప్రాంతాల్లో ఇలా :**

కరీంనగర్ కార్పొరేషన్‌లోని 3 డివిజన్లలో బీజేపీకి తిరుగుబాటు అభ్యర్థులు ఉన్నారు. తమకు టికెట్ నిరాకరించారని వారు ప్రచారంలో ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ 3 డివిజన్లలో సై అంటే సై అనేలా పోరుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 467 డివిజన్లు, వార్డుల్లో దాదాపు 50 చోట్ల పార్టీలకు ఈ బెడద ఉంది. ఖమ్మం జిల్లాలోని వైరాలో 8 వార్డులలో 9 మంది అధికార పార్టీకి రెబెల్స్‌గా ఎన్నికల బరిలో ఉన్నారు. సత్తుపల్లిలో ఒక వార్డులో, కల్లూరులో రెండుచోట్ల భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) తిరుగుబాటు అభ్యర్థులు రంగంలో నిలిచారు. సూర్యాపేటలో కాంగ్రెస్‌లో 8 మంది, బీఆర్ఎస్‌లో 3, నల్గొండ కార్పొరేషన్‌లో మూడు పార్టీల తరఫున ఒక్కో డివిజన్‌లో ఒకరు చొప్పున తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తిరుమలగిరిలో కాంగ్రెస్ నుంచి నలుగురు, భారత రాష్ట్ర సమితి నుంచి ఒకరు రెబల్ అభ్యర్థులున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్ పార్టీకి రిజైన్ చేశారు. కల్వకుర్తిలోని 11వ వార్డులో నామినేషన్ వేసినప్పటికీ టికెట్ దక్కలేదు. దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లిలో భారత రాష్ట్ర సమితి టికెట్లు రాని 9 మంది ఏఐఎఫ్‌బీ నుంచి పోటీలో ఉన్నారు. టికెట్ రాకపోవడంతో వనపర్తి జిల్లాలోని పెబ్బేరు 3 వార్డులో మాజీ కౌన్సిలర్ సువర్ణ, ఆమె భర్త కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రాములు ఇద్దరూ ఎన్నికల బరిలో ఉంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. మెదక్ కాంగ్రెస్‌లో ముగ్గురు, బీఆర్ఎస్ ఒకరు అసమ్మతి రాగం వినిపిస్తున్నారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, సదాశివపేట, జహీరాబాద్, గడ్డిపోతారం, అందోలు బల్దియాల్లో తిరుగుబాటు అభ్యర్థుల బెడద ఎక్కువగా ఉంది. మరోవైపు సంగారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేశారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి 15 మంది, భారత రాష్ట్ర సమితికి ఆరుగురు రెబల్ అభ్యర్థులున్నారు. ఉమ్మడి వరంగల్‌లో 260 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి 26 మంది రెబల్ అభ్యర్థులు ఉన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో కాంగ్రెస్ నుంచి ఏడుగురు తిరుగుబాటు అభ్యర్థులు బరిలో నిలిచారు. రెబల్ అభ్యర్థుల కారణంగా తమ భవితవ్యం తారుమవుతుందని ఆయా పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభర్థులు వాపోతున్నారు.

## ఉచిత కరెంటు దేశానికి ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 2 లక్షల ఇళు కట్టినా పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

**ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారు**

ఉచిత కరెంటు దేశానికి ఆదర్శమైందని, ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్ అని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీ చెప్పారని, మూడుసార్లు మోదీ ప్రధాని అయినా పాలమూరును జాతీయ ప్రాజెక్టు చేయలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టు ఇవ్వలేదని, మెట్రో, మూసీకి నీళ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తిపై స్పష్టత లేదని, ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చారు తప్ప అణాపైసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

**తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది**

బీజేపీ హామీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని, బీఆర్ఎస్, బీజేపీ బంధం ఫెవికాల్, వీణా-వాణి బంధం కాదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ చచ్చి అవయవదానం చేసిందని, ఓట్లు, సీట్లు బీఆర్ఎస్ దానం చేసి 8 చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరాన్ని ఏటీఎంగా మార్చారని మోదీ, అమిత్‌షా స్వయంగా చెప్పారు. కాళేశ్వరంపై కమిషన్ వేసి నిందితులను అరెస్టు చేయాలని అసెంబ్లీలో నిర్ణయించామని, అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ సీబీఐ విచారణ చేపట్టలేదని, కేసీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేయాలని అసెంబ్లీలో తీర్మానిస్తే సీబీఐ విచారణ లేదని వివరించారు. “ఉచిత కరెంటు దేశానికి ఆదర్శమైంది. ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్. రైతులకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది. పాలమూరు జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రచారానికి తీసుకువచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాని సహా దేశం మొత్తం నేతలను తీసుకురండి. బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తాం. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీ చెప్పారు. ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చారు తప్ప అణాపైసా ఇవ్వలేదు.“

## మరో రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు

-మొదటిపేజీ తరువాయి

వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ఇవ్వలేదు కానీ బంగారం ధర మాత్రం భారీగా పెరిగిందని అన్నారు. అప్పుడు బంగారం ఆశపెట్టిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులపై తిట్ల వర్షం కురిపించడం తప్ప రేవంత్ రెడ్డికి తెలిసిందేమీ లేదని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నికల తర్వాత రైతు బంధు ఇస్తామని ముఖ్యమంత్రి అంటున్నారని, కానీ ఈ నెల 11 లోపు ఇవ్వకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో పోటీ పడాలని సవాల్ చేశారు.

## మారథాన్ ఈవెంట్లలో పాల్గొన్న బండ అనిల్ కానిస్టేబుల్

**బండ అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని కొత్త పేట గ్రామానికి చెందిన బండ అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బండ అనిల్ కానిస్టేబుల్ వివిధ రాష్టాలలో నిర్వహిస్తున్న మారథాన్ ఈ వెంట్లలో పాల్గొని ఎంతో మంది యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన బండ అనిల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి మహేష్ గితే ( ఐపీఎస్ ) అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఈ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని, ముఖ్యంగా యూత్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని. అన్నారు అనంతరం ఇటీవల ముంబాయిలో జరిగిన మారథాన్ పోటిల్లో పాల్గొని 42.2 కిలోమీటర్లు 3 గంటల 26 నిముషాలలో,రాజస్థాన్ రాష్టంలో జరిగిన ఇండియా బాడర్ లో అత్యంత చలిలో 100కిలోమీటర్లు 14 గంటలలో చేరుకున్నారు. అలాగే కోల్ కత్తా రాష్ట్రంలో జరిగిన మారథాన్ లో పాల్గొని 25 కిలోమీటర్లు 1గంట 56 నిమిషాలలో చేరుకున్నారు. ఢిల్లి లో జరిగిన మారథాన్ లో పాల్గొని 21 కిలోమీటర్లు 1 గంట ముప్పై ఎనిమిది నిముషాలలో చేరుకున్నానని తెలిపారు

# రూ.20 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి

**కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,తో కలిసి చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**





**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**ఉప్పల్ నల్ల చెరువును రూ.20 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ తెలిపారు.నల్ల చెరువును రూ.20 కోట్లతో పూర్తి స్థాయిలో సుందరీకరణ చేయడం జరుగుతుందని చెప్పారు.ఉప్పల్ నల్ల చెరువును గురువారం హైడ్రా కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితరెడ్డి,లు సందర్శించారు.నల్ల చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులకు సూచించారు.చెరువు పరిసర ప్రాంతాలలో కబ్జాలను సైతం త్వరలోనే తొలగించనున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈగ అంజయ్య ముదిరాజ్,లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి అలుగుల అనీల్ కుమార్,మంద మురళి కృష్ణ రెడ్డి,జనగాం రామకృష్ణ, సుంకు శేఖర్ రెడ్డి గొరిగే మహేష్ అల్వల భాస్కర్, ప్రేమ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,కాటపల్లి విజయ కుమార్ సి.ఎస్.నరేష్, రంగుల శేఖర్ ముదిరాజ్ ప్రశాంత్ రెడ్డి,ఎండీ అఫ్జాల్,తుమ్మల రాజేందర్ రెడ్డి మోహన్ మోహన్ నాయక్ చింతకింది శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లోని పలు పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్,లోని ఈస్ట్ కళ్యాణపురి, బాలాజీఎంక్లేవ్ నార్త్ కళ్యాణపురి,బ్యాంక్ కాలనీ పార్కులలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ...త్వరలో డివిజన్లోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కొరకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుపుతామని తెలిపారు.అదేవిధంగా డివిజన్లోని ప్రజలు పార్కులలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ములను చిల్డ్రన్స్ ఎక్విప్మెంట్ ని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్ శ్యామ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

**కరాటే మాస్టర్ రవికుమార్ గౌడ్ కు"దబెస్ట్ టీమ్"గా ట్రోఫీ అందజేత..**






**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో కుషాయిగూడ,చర్లపల్లి చెందిన ఛాంపియన్ షాటోఖాన్ మార్షల్ట్స్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు.కరాటే పోటీలలో ఇందులో కట విభాగంలో నాలుగు బంగారు పతకాలు రెండు వెండి పతకాలు మరియు మూడు కాంస్య పతకాలు,అలాగే కుమిటే విభాగం లో ఐదు వెండి పతకాలు మరియు నాలుగు కాంస్య పతకాలు సాధించారని ఛాంపియన్ షాటోఖాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్,ప్రెసిడెంట్ బుడిగే రవికుమార్ గౌడ్ తెలిపారు.వీరిలో శ్రీశాంత్ గౌడ్, విష్ణు ప్రభావ్ మనస్విని బంగారు పతకాలు సాధించారు.అలాగే రుద్ర,శ్రీహిత వెండి పతకాలు సాధించారు.అలాగే మనస్విని,శ్రీనిష్,ఉదయశ్రీ కాంస్య పతకాలు సాధించారు.అలాగే కుమిటే విభాగంలో శ్రీశాంత్ గౌడ్ విష్ణు శ్రీహిత ఉదయశ్రీదరుద్ర వెండి పతకాలు సాధించారు. అలాగే శ్రీనిష్ ప్రభావ్ మనస్వాని మనవిశ్రీ ఈ కరాటే పోటీలలో ముఖ్య అతిథిగా వచ్చిన విశాఖపట్నం ఎమ్మెల్యే వెస్ట్ గవర్నమెంట్ విప్ ఎమ్మెల్యే పి.జి.వి.ర్ నాయుడు, కరాటే ఆర్గనైజషన్ సెక్రటరీ తాజుద్దీన్ లు హాజరయ్యారు. అలాగే కరాటే మాస్టర్ రవికుమార్ గౌడ్ ను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. గెలిచిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు.

# సత్యసాయి స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా 7వ ఆగమ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**సత్యసాయి స్కూల్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ఆగమ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు వెంకటరావు శ్రీవాణి హాజరై విద్యార్థుల పరేడ్ను స్వీకరించి క్రీడల ప్రాముఖ్యతపై మాట్లాడారు.కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ సంగీతలక్ష్మి,డాక్టర్ బి.వి.చారి పాల్గొని విద్యార్థులను క్రీడల్లో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సత్యసాయి స్కూల్ డైరెక్టర్ గడ్డం భవాని,పారుపల్లి హనుమంతరావు,నాగుల కనకయ్య వెంకట్ రెడ్డినగర్ డెవలప్మెంట్ జనరల్ సెక్రటరీ పీసరి శంకర్ ఆవుల మొహమ్మద్ జాంగిర్, సుధాకర్ సుదర్శన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా మద్దూరి శీను,నరేందర్ రాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు నిర్వహించిన పరేడ్,క్రీడా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అతిథులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** మండల పరిధిలో రజాక్పల్లి గ్రామ సర్పంచ్ కనకరాజు తన ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన గుండెల్లి చిన్న ఎల్లయ్య(75)గురువారం అనారోగ్యంతో మరణించగా గురువారం బాధితుడి కుటుంబానికి సర్పంచ్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని గ్రామ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న గ్రామ సర్పంచుని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో గౌడ సర్పంచులకు ఘన సన్మానం..

**సర్వర్ సర్దాయి పాపన్న సేవాసమితి అధ్యక్షులు పంజాల జయంతిగౌడ్**




**కొల్చారం,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి గౌడ సర్పంచులకు సర్వర్ సర్దాయి పాపన్న సేవాసమితి అధ్యక్షులు పంజాల జయంతిగౌడ్ ఆధ్వర్యంలో గురువారం కొల్చారం మండలంలోని సర్పంచులుగా ఎన్నికైనటువంటి అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్(గజిని) మరియు పాతూరి దయాకర్ గౌడ్,లకు సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు రేఖాగౌడ్,సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ గౌడ్,తాళ్ల వీరేంద్ర కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్,మెదక్ జిల్లా జై గౌడ్ జిల్లా అధ్యక్షులు రామసానిపల్లి అంజాగౌడ్,పోతంశెట్టిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్ముల రాజాగౌడ్,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టమాటాకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి,టమాటా రైతులను ఆదుకోవాలి..



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి05(సూర్యరేఖ)** నిన్న మొన్నటి వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వరకూ నలభై నుంచి యాభై రూపాయలు కేజీ పలికిన టమాటా నేడు టమాటా ధర ఒక్కసారిగా పదిరూపాయలకు పడిపోయిందని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ గోధా లక్ష్మీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భముగా లక్ష్మీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. రెండు నెలల క్రితం టమాటా రూ.150లకు ఉండేదని,టమాటా సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయిందని,ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం,ఇక్కడ సాగు ఎక్కువ విస్తీర్ణంలో కావడంతో ధర కొంచెం నలభై రూపాయలకు చేరుకుంది.కానీ..ప్రస్తుతం కిలో పది రూపాయలే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని పలు గ్రామాల పరిస్థితి దారుణంగా మరి రైతు మాత్రం కిలో టమాటా పది రూపాయలకు ట్రాక్టర్ లోపోసి అమ్ముకుంటున్నారని,ఎక్కువ దిగుబడి రావడంతో టమాటా ధర పూర్తిగా పడిపోయిందని,రానున్న రోజుల్లో మరింత ధర పడిపోయే అవకాశముందని రైతు చెబుతున్నారని కిసాన్ మోర్చా నాయకులూ లక్ష్మీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం రైతుల గిట్టు బాటు ధర చెల్లించి సంచార వాహనాలు ద్వారా అమ్మేది ...టమాటా ఎక్కువ దిగుబడి రావడంతో టమాటా ధర పూర్తిగా పడిపోయింధీ. కాబ్బట్టి ప్రభుత్వం చొరవ తీసుకోని రైతులకు మద్దత్తు ధర నిర్ణయించి చెల్లించి,రైతు బజార్లు,తెలంగాణ పౌర సరఫరాల శాఖా ద్వారా రైతు బజార్లు,సంచార మొబైల్ వాహనాల ద్వారా అమ్మకాలు సాగించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా కార్వాన్ కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి..**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మందమర్రి,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 59,60డివిజన్ల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌తో కలిసి ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి పరిసరాలను సమీక్షించి,శాంతి భద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చట్టవిరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. స్థానిక ప్రజలకు,అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో రోడ్డు ప్రమాదం..వ్యక్తి మృతి



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు. రోడ్డు దాటుతున్న సమయంలో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో చిన్న అంజయ్య (49) తీవ్రంగా గాయపడ్డాదాని, మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు.కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు వివరిస్తూ కంటిచూపు సరిగ్గా లేకపోవడంతో తన 18ఏళ్ల కూతురితో కలిసి రోడ్డు దాటుతున్న సమయం లో ప్రమాదం జరిగినట్లు సబ్ ఇన్స్పెక్టర్ మునావర్ అలీ తెలిపారు.కేసును తారుమారు చేస్తారనే ప్రజల ఆందోళనతో స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో తదుపరి విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

## మేడిపల్లి క్రైమ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎలక్షన్ రెడ్డికి సన్మానం..



**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**మేడిపల్లి క్రైమ్ ఇన్స్పెక్టర్ గా ఎలక్షన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గడ్డం రవికుమార్, దేవేంద్రచౌదరి, లు ఘనంగా సన్మానించారు. కొత్తగా విధుల్లో చేరిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్,దేవేంద్రచౌదరి మాట్లాడుతూ.. మేడిపల్లి పరిధిలో ఇటీవల బాధ్యతలు శాంతిభద్రతల పరిరక్షణలో ఎలక్షన్ రెడ్డి సమర్థంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.నేర నియంత్రణ,ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన సేవలు ప్రజలకు మరింత మేలు చేస్తాయని అన్నారు. సన్మాన కార్యక్రమానికి స్పందించిన ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ. మేడిపల్లి ప్రాంతంలో చట్టసౌకర్యాల పరిరక్షణే తన ప్రధాన బాధ్యత అని చెప్పారు.ప్రజల సహకారంతో శాంతిభద్రతలను బలోపేతం చేస్తూ, నేరాలకు కట్టుదిట్టుగా అడ్డుకట్ట వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# "సూర్యరేఖ" ఎఫెక్ట్







**సూర్యరేఖ దినపత్రిక కథనానికి స్పందించిన 765 డీజి రోడ్డు అధికారులు..**

**నిజాంపేట,ఫిబ్రవరి5 (సూర్యరేఖ)** మండల కేంద్రంలో 765 డీజి డాంబర్ రోడ్ పరిస్థితి దయనీయంగా మారిందని..రోడ్డు వేసి మూడు నెలలు గడవకముందే డాంబర్ లేచిపోయి గుంతలు పడటం రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నాయని "సూర్యరేఖ"దినపత్రికలో కథనం ప్రచురితం కాగా ఆర్ అండ్ బి అధికారులు వెంటనే "సూర్యరేఖ"కు స్పందించి బుధవారం రాత్రి గుంతలుగా ఉన్న రోడ్డును జెసిబి సహాయంతో తొలగించి కొత్తగా డాంబర్ వేయించారు.ఇట్టి సమస్యను వెలుగులోకి తెచ్చిన "సూర్యరేఖ" దినపత్రిక యాజమాన్యానికి స్పందించిన అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు పనులను పరిశీలించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**రామంతపూర్ ఇందిరానగర్ మసీదు గల్లిరోడ్లు పనులను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఫిబ్రవరి18వ తారీకు నుండి పవిత్ర రంజాన్ నెల ప్రారంభం అవుతున్న నేపథ్యంలో త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది. ఉప్పల్ ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో దశాల వారీగా రామంతపూర్ డివిజన్ అన్ని పనులు పూర్తి అవుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖాజా భాయ్ మహమ్మద్ జక్రియా,ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్ అబ్దుల్ మథిన్ అబ్దుల్ రహీం, మహ్మద్ కరీం మహమ్మద్ సాహిల్ ఆదినారాయణ గౌడ్ గంగపుత్ర భాస్కర్ సూర్య,ఐకాన్ మధు స్వామి, సాయి సుధాకర్ కుమార్ రమేష్ శ్రీనివాస్,అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**నాచారం డివిజన్ వివెస్టి కాలనీకి చెందినమహమ్మద్ షాహిన్ అనారోగ్య కారణాలతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.వారి చికిత్స ఖర్చు కోసం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని సంప్రదించగా వారికి రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని,అయితే సీఎం రిలీఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో చెక్కులు మంజూరు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేకర్,లకు మహమ్మద్ షహీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మహమ్మద్ యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు.. అరబిక్ టీచర్ అరెస్ట్



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మదర్సా టీచర్ నస్తీర్ రజాక్(19) వ్యక్తి ఏడేళ్ల బాలిక ప్రైవేట్ భాగాలు తాకి,లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన కలకలం వెలుగులోకి వచ్చింది.సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన చోటుచేసుకోగా బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.నిందితుడు గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోలిచౌకి ప్రాంతంలో ఓఅపార్ట్మెంట్ లో నివాసముంటున్న బిహార్ కు చెందిన నస్తీర్ రజాక్ అనే అరబిక్ టీచర్ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగులో పోలీసులు టీచర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## మార్చి 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**రెవరెండ్ గోనెపల్లి ఆధ్వర్యంలో కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్**




**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** హోరేబు ప్రేయర్ హౌస్ మినిస్ట్రీస్ సౌత్ స్వరూప్ నగర్ లో మార్చి 9న మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తీర్మానించడం జరిగింది. ఉదయకాల ప్రార్థన సహవాస కూడిక ఏర్పాటు చేయడం జరుగుతుందని,మార్చు 9న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం కొమ్మడి కృష్ణారెడ్డి గార్డెన్,లో జరపాలని సిద్ధపాటు కూడికలో నిర్ణయం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సంజయ్,ఆనంద్,ఎంఎస్ దయానంద్,యూసబ్జం డాక్టర్ రమేష్ బాబు,రెవరెండ్ బొక్క ఎలియా రెవరెండ్ గోనె ఫిలిప్స్,ఇమ్మానియేల్ ప్రకాష్,బోర్డ్ రిబ్కా సునీత,రక్షిత ఎస్కిల శ్రీదేవి,ఎస్తేరు శోభ, తదితరులు పాల్గొంటారని గోనె ఫిలిప్ తెలియజేశారు.


## జగదాంబ ఆలయ నిర్మాణానికి 10 గుంటల భూమి విరాళం..



**శివంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని శంకర్ తండాలో సేవాలాల్ జగదాంబ ఆలయ నిర్మాణానికి లక్షల రూపాయల విలువైన భూమిని విరాళంగా అందించి అందరితో "శబాష్" అనిపించుకున్న స్థలదాతలను పలువురు అభినందించారు.ఇక వివరాలలోకి వెళ్తే..ఉసిరికపల్లి రెవిన్యూ పరిధిలోని శంకర్ తాండ శివారులో వెల్దుర్తి, పాంబండ,ఉసిరికపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 56లో పది గుంటల భూమిని స్వర్గీయ మాలోత్ లోక్య,ఫకీరా కేవ్లా, సోమ్లా,గన్య, లాల్య,జేమ్లా,పాత్ లోత్ ఫకీరా,గన్య కేతావత్ బిక్య, తుకరామ్ స్మారకార్థం కుటుంబసభ్యులు విరాళంగా అందజేశారు.గజం జాగ కోసం అన్నదమ్ములు గొడవలు పడుతున్న నేటి తరుణంలో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి అప్పగించగా,అందులో ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు చకచక సాగిపోతున్నాయి.అడిగిన వెంటనే కాదనకుండా లక్షల విలువచేసే భూములను నిస్వార్థంగా ఆలోచించి,తాండవాసుల అవసరాలకు విరాళంగా అందించిన మాలోత్,పాత్ లోత్,కేతవత్ కుటుంబసభ్యులను ఉసిరికపల్లి గ్రామ ప్రజలతో పాటు,భీమ్లాసక్రు తాండ గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన తాండల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో ఇలాంటి సేవధరులు ఉండడం గొప్పదని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రశంసలు అందజేశారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

# రూ.4కోట్ల 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం




### కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీలోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.రామంతాపూర్ చర్చి కాలనీ కేటీఆర్ నగర్,లక్ష్మీనారాయణ కాలనీ శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రామంతాపూర్ కేటిఆర్ నగర్ లో రూ.1కోటి 15లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం రామాంతపూర్ శ్రీరమణ పురంలో రూ.1 కోటి 50 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్లు నిర్మాణం రామాంతపూర్ చర్చికాలనీలో రూ.కోటి 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,లక్ష్మీనారాయణ కాలనీలో రూ.92 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం నిధులు మంజూరు చేయించి కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అందచేశారు. కార్యక్రమంలో రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీ చర్చి కాలనీ శ్రీరమణపురం కేటీఆర్ నగర్ కాలనీ,ల అధ్యక్షులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డనే వచ్చా..ఓటు వేసి ఆశీర్వదించండి.

అభివృద్ధి చేస్తా..



**ఖమ్మం,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ గా యాస నాగమణి శ్రీకాంత్ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. 17వ వార్డు ఓటర్లు విజయ తిలకం దిద్ది ఆశీర్వదించారు చాలా హుషారుగా కలివిడిగా అందరితో మంచిగా నడుచుకునే నాగమణిని చూసి విజయం నీదే అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,బాజీ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు.

## సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు




**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ మజీద్ లైన్‌లో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పర్యటించి పరిశీలించారు.గతంలో ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన పాత సివరేజ్ లైన్ కారణంగా ఇంద్రనగర్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన కార్పొరేటర్,సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇంద్రనగర్ మెట్ల గల్లీ నుంచి మార్కండేయస్వామి గుడి వరకు 300 డయా పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించారు.ఈ పనులలో భాగంగా ఇంద్రనగర్ ఈద్గా నుంచి మార్కండేయస్వామి గుడి వరకు రూ.30 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంకురి కుమారస్వామి,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బొడ్డుపల్లి దానయ్య,దామోదర కామేశ్వరరావు,శీలం సోమశేఖర్ గౌడ్,దేవా, జకిరియా,తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్యం ఇస్తానని చెప్పి.. తప్పించుకున్న హోటల్ వ్యాపారి

రూ.1.50 కోట్లకు టోకరా

**చెన్నూర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** భీమారంలో ఇసుక రీచ్‌లో భాగస్వామ్యం ఇస్తానని చెప్పి కోట్ల రూపాయల మేర మోసానికి పాల్పడిన ఘటన భీమారం గ్రామంలో కలకలం రేపుతోంది.ఈ మేరకు భీమారం నివాసి కొత్త పోటు మహేష్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం, భీమారం గ్రామానికి చెందిన వేముల శ్రావణ్ గౌడ్ (హోటల్ వ్యాపారి)గత ఆరు నెలల క్రితం ఇసుక రీచ్‌లలో భాగస్వామ్యం ఇస్తానని చెప్పి మహేష్ వద్ద నుండి రూ.11లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు భాగస్వామ్యం ఇవ్వకపోవడమే కాకుండా డబ్బులు కూడా తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తూ వచ్చాడని ఆరోపించారు.ఈనెల 4వ తేదీన ఉదయం ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి అతని ఇంటికి, హోటల్‌కు వెళ్లి చూడగా రెండూ తాళం వేసి మూసివేసి ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు. తదుపరి విచారణలో ఇదే విధంగా వేముల శ్రవణ్ గౌడ్ పలువురు వ్యక్తుల వద్ద నుండి కూడా డబ్బులు వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది.నాసాని సువర్ణ,కొతపోటు రంజిత్ రెడ్డి,పుసాల రాజేష్ పోతు నిశాంత్ రెడ్డి,పుసాల రుద్రశర్మ కొమ్ము తరుణ్, మామిడి సురేష్,బోయిని కుమార్, తదితరుల వద్ద నుండి లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం.ఇతరులతో కలిపి మొత్తం సుమారు రూ.1.50 కోట్లు వరకు డబ్బులు వసూలు చేసి, ఎలాంటి భాగస్వామ్యం ఇవ్వకుండా పరారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

## భీమారంలో కొమ్ము శ్రీనివాస్ యాదవ్‌కు నివాళులు

కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు



**చెన్నూర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అకాల మరణాన్ని స్మరించుకొని వారి ఆత్మ శాంతిం చేకూరాలని సంతాప సభ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్,లు మాట్లాడుతూ .గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్సాహంగా గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి పాటుపడారని తెలిపారు.ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఎన్నో సేవలు అందించిన గొప్ప మహనీయుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఈరోజు మనలో లేకపోవడం చాలా బాధాకరమని,వారి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుల పెద్ద కొమ్ము లింగన్న యాదవ్,నియోజకవర్గ అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణయాదవ్, ప్రధానకార్యదర్శి దారవేణి తిరుపతి యాదవ్,ఉప సర్పంచ్ గోల కిట్టయ్య యాదవ్ మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్,కొమ్ము జయరాజు యాదవ్ విజయరాజు యాదవ్,దేవేందర్ యాదవ్ ఆవరగాని శ్రీనివాస్ యాదవ్, కొమ్ము మల్లేష్ యాదవ్, కొమ్ము రామన్న యాదవ్,కొమ్ము శంకరన్న యాదవ్,ఒదన్న యాదవ్,సతీష్ యాదవ్ కొమ్ము సురేందర్ యాదవ్ మల్లెత్తుల నరేష్ యాదవ్, రంజిత్ యాదవ్,దుశ్యాంత్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోరెడ్డి రవి సత్యం రాజబాబు సాగర్ నాయకులు పాల్గొన్నారు.

## 12 వార్డు స్వతంత్ర అభ్యర్థిగా షేక్ జాన్ పాషా

జోరుగా ప్రచారం



**ఖమ్మం,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపించాలని షేక్ జాన్ పాషా ఓటర్లను కోరారు.ఎన్నికల గుర్తు ఆపిల్ గుర్తుతో గడపగడప ప్రచారంలో తిరుగుతూ ప్రచారం చేశారు.మహిళలతో స్వచ్ఛందంగా వచ్చి ప్రచారంలో పాల్గొని పురవీధుల్లో ప్రచారం నిర్వహించి ఆపిల్ గుర్తుపై పవిత్రమైన ఓటు ముద్ర వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా



**బెల్లంపల్లి,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల ఏర్పాటు,పోలీసు బందోబస్తు,సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను సీపీ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సమయంలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,1టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ సంపత్,ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..

ప్రారంభించిన కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ




**బెల్లంపల్లి,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో గురువారం ఉపాధి హామీ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.సర్పంచ్ నాతరి మల్లమ్మ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాలను100 నుంచి120 రోజులకు పెంచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వీధిలైట్లు లేక అంధకారంలో నిజాంపేట




**నిజాంపేట,ఫిబ్రవరి5(సూర్యరేఖ)**మండల కేంద్రంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో అంధకారం అలుముకుంటోంది. రామాయంపేట-సిద్దిపేట రహదారిపై వెళ్లే ప్రయాణికులు,లైట్లు లేక బస్సులు ఎక్కడ ఆపాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి మండలమైన రామాయంపేటలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించినా నిజాంపేటలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి వీధి దీపాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నేటి నుంచి పూరీలో బిఎంఎస్ జాతీయ మహాసభలు..

బిఎంఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు




**కొల్చారం,ఫిబ్రవరి05 (సూర్య రేఖ)** కార్మికుల శ్రేయస్సు కోసం నిర్వహించే బిఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో ఈనెల 6వ తేదీ శుక్రవారం నుండి 8వ తేదీ వరకు జరిగే బిఎమ్ ఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

# గాంధీ హైస్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**వెంకట్ రెడ్డినగర్ డివిజన్లో స్థానిక గాంధీ హైస్కూల్ చైర్మన్ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అవి జీవితంలో సమయపాలనను,ఓటమిని తట్టుకునే ధైర్యాన్ని మరియు పట్టుదలను నేర్పుతాయని పేర్కొన్నారు. ఆటలో గెలుపు కంటే పాల్గొనడమే ముఖ్యమని ఓటమి నేర్పే పాఠాలు భవిష్యత్తు విజయాలకు పునాదులని ఆయన అన్నారు. గెలుపు లభించినప్పుడు అది బాధ్యతను పెంచుతుందని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవరుచుకోవాలని అరుణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యోజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషోర్,రామ్ రెడ్డినగర్ ప్రధాన కార్యదర్శి రాకేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి,నవీన్ ముదిరాజ్ భాను భాస్కర్ చోటా సుమిత్ నాని మిట్టు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం రద్దును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

## వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి..

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి05 (సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో బుధవారం జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం కోట్లాదిమంది ఆదివాసి దళితులు బలహీన వర్గాలు,పేదల ఉపాధి హామీ హక్కులను కాలరాసే విధంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది పేదల కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్రామ్ జి చట్టం (వీ బిజీ రామ్ జీ పథకం) కార్పొరేట్లు, భూస్వాములు,ధనవంతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉన్నదన్నారు. గత చట్టంలో 90శాతం నిధులు కేంద్రమే భరించేది కానీ నూతన చట్టంలో 60 శాతం నిధులే ఇస్తామని మిగిలిన 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలనే నిబంధన ఉపాధి హామీని సమాధి చేయడమేనని చించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాల్లో ఈ పథకాన్ని ఎలా అమలు చేస్తారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ కాలంలో 60 రోజులపాటు ఉపాధి పనులను నిలిపివేయాలని నోటిఫై చేసిన ప్రాంతాల్లోని పనులు కల్పించాలనే నిబంధనల వలన 125 రోజులు పని కల్పిస్తామనే హామీ బూటకమని అన్నారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే అధికారంలో ఉండటం వలన పేరును తొలగించి బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీని మరోసారి హత్య చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఆనాటి యూపీఏ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఒత్తిడి వలన పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం పేదల ఉపాధి హామీని హరించడమేనని, తెలంగాణలో 60లక్షల మంది ఉపాధి హామీ పథకం కింద జాబు కార్డులు కలిగి ఉన్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం రాకముందు దళితులు, గిరిజనులు పేదలు సుదూర ప్రాంతాలు,పట్టణాలకు వలసలు వెళ్లేవారని,తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో అంబలి కేంద్రాలు వెలిసేవని అటువంటి పరిస్థితి నుండి ఉపాధి హామీ చట్టం 2006లో వచ్చిన తర్వాత పేదల జీవన ప్రమాణాలు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కనికరపు అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తలపెట్టిన ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మండల కేంద్రాల్లో నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కార్యదర్శి కొండ గొర్ల లింగన్న, సిపిఎం సీనియర్ నాయకులు కే బుచ్చయ్య, గుడ్ల రాజన్న, సిఐటి నాయకులు అంబటి లక్ష్మణ్, డి రాజన్న, ఐద్వా సీనియర్ నాయకురాలు పోతు విజయ, చేతి వృత్తిదారుల నాయకులు కనికారపు గంగన్న, నరసయ్య , మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ప్రగతిని సాధిస్తా

**7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డ్ కౌన్సిలర్ గా తనను ఆదరించి గెలిపిస్తే వార్డ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రగతిని చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన గుర్రం శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం వార్డు పరిధిలోని జర్నలిస్ట్ కాలని,బాలాజీ టౌన్ షిప్, పద్మావతికాలని, సాయికుటీర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నానని బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించే సమర్థత,నిబద్ధత ఉన్నాయని ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఆప్యాయతలను మరవలేనని,ఎక్కడికి వెళ్లినా తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని వార్డు ప్రజలు తనను ఆదరించాలని



కోరారు. వార్డ్ లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. వార్డు పరిధిలో ధార్మిక సేవా కార్యక్రమంలో బాగంగా తన సొంత స్థలంలో రామాలయం నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. వార్డులో అర్హులైన వృద్ధులు వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. వార్డులో దొంగల బెడద అధికంగా ఉందని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపడతానన్నారు. నిరుపేద ఉన్నత విద్యావంతులకు, క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు. నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని,వార్డు ప్రజలు తనను ఆదరించి తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన మద్దతు దారులు, అభిమానులు,వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**46వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య**



**కామారెడ్డి.ఫిబ్రవరి05(సూర్యరేఖ)**అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని 46 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య అన్నారు. గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ గా గెలిపించి అబివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండవ సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని మహిళలను,యువకులను,వార్డు ప్రజలను వేడుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి 46వ వార్డు అభివృద్ధి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటి సి. మోహనరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు,మాజీ సిడిసి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## లక్కినేని సతీష్ కి బ్రహ్మరథం పట్టిన 8వ వార్డు ఓటర్లు..



**ఖమ్మం,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామంలో ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మాకు ఒక అవకాశం ఇవ్వండి.. మీకు అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ కల్లూరు మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ దూసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, పసుపులేటి శ్రీనివాసరావు,జాంగా నరసింహారావు, భూక్య బాలకృష్ణ,శివ,కృష్ణ వాడపల్లి శీను, కంభంపాటి పుల్లాచారి,జంగం నరేష్,తోట సుబ్బారావు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

## గంజాయి త్రాగుతూ,రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్..

**105 గ్రాముల గంజాయి,బైక్,సెల్‌ఫోన్ స్వాధీనం..**

**మత్తు పదార్థాలపై పోలీసుల ఉక్కుపాదం..**




**చెన్నూర్,ఫిబ్రవరి05 (సూర్యరేఖ)** భీమారంలో నమ్మదగిన ముందస్తు సమాచారం మేరకు భీమారం ఎస్ఐ ఏ.రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి త్రాగుతూ,రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో నిందితులుగా సెగ్యం ఆదిత్య, దుర్గం సందీప్,పెద్దల అంజిగా గుర్తించారు. వీరు గంజాయి వినియోగించడమే కాకుండా ద్విచక్ర వాహనం ద్వారా రవాణా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుల వద్ద నుండి పోలీసులు 105 గ్రాముల గంజాయి,ఒక బైక్,ఒక సెల్‌ఫోన్,లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి,మరింత దర్యాప్తు చేపట్టారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నవీన్ హెచ్చరించారు.

## రాయికల్ మండలం ఉపసర్పంచ్‌ల ఫోరమ్ ఎన్నిక



**రాయికల్,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరమ్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించగా కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా మూగల సంజీవ చారి,ఉపాధ్యక్షులుగా భూక్యా శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అల్లెపు గంగాధర్,కోశాధికారిగా ఎండీ చంద్ పాషా,సభ్యుడు మధు పాక నారాయణ సలహాదారులుగా మాలోతు సూర్య,కాయితీ సంజీవ్, అర్మూరి లక్ష్మీనారాయణ గుగ్లవత్ శ్రీనివాస్లను నియమించారు. ఫోరమ్ కార్యవర్గ సభ్యులుగా బోడ రాజకుమార్,బానవత్ రవి,కొంపెల్లి ప్రియాంక, అల్లెపు నర్సయ్య,కుర్ర మల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ. ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,మండల స్థాయి అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

**గ్రామ సర్పంచ్ భవాని సౌందర్యరఘుపతి**
**రూ.10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ..**



**మసాయిపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఇందులో భాగంగానే,స్థానిక మహిళా సమాఖ్య సభ్యుల చిరకాల కోరిక నెరవేరుస్తూ,రూ. 10 లక్షల ప్రత్యేక నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గురువారం అత్యంత వైభవంగా గ్రామసర్పంచ్ భవానిసౌందర్యరఘుపతి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...పొదుపు సంఘాల మీటింగ్‌లు, వార్షిక సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇకపై అద్దె భవనాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. మహిళలకు కుట్టు మిషన్లు,హస్తకళలు మరియు ఇతర కుటీర పరిశ్రమలపై శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని వినియోగిస్తామన్నారు. తమ కోసం ప్రత్యేకంగా రూ. 10లక్షల నిధులు కేటాయించి,సొంత భవనాన్ని నిర్మిస్తుండటం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఆరు నెలల్లోగా నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని పూర్తి చేసి, భవనాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ సంతోష్ రెడ్డి, ఎంపీడీఓ విఘ్నేశ్వర్ ఎంపీవో నరేష్ కుమార్ సీసీ సుల్తాన వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపితోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం







**బిజెపి గెలుపు..అభివృద్ధికి మలుపు**
**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.**

**రామాయంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** దేశం రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే బిజెపి తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం రామయంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. బిజెపి అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. నేడు యావత్ దేశం మొత్తం బిజెపి వైపు చూస్తుందని,ఇందులో ముఖ్యంగా యువత, నిరుద్యోగులు,మహిళలు అధిక సంఖ్యలో ఉండడం గమనార్హం అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఉద్యమకారులను తెలంగాణ ప్రజలను వంచించి మోసం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఏనాడు అవినీతికి పాల్పడదని,తమ అభ్యర్థులు సైతం ప్రజాసేవ కోసం అభివృద్ధి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. బిజెపి తరపున ధనవంతులు కానీ అవినీతిపరులు కానీ పోటీలో ఉండరని,కేవలం నిరుపేదలు సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నవారు మాత్రమే.. పోటీలో ఉంటారని అటువంటి వారికి మాత్రమే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిజెపి పార్టీపై నమ్మకం నుంచి అభివృద్ధి కోసం భవిష్యత్ తరాల కోసం తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

**-దోచుకోవడం,దాచుకోవడం ఆ పార్టీల నైజం..**
**మెదక్ ఎంపీ.రఘునందన్ రావు..**

దేశంతో పాటు రాష్ట్రంలో ప్రజలను మోసం చేయడం దాచుకోవడం కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలోకి చెల్లుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం,రాష్ట్రంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఆస్తులు కూడగట్టుకోవడమే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన అమరులను పూర్తిగా మర్చిపోయి కేవలం తమ కుటుంబీకులకు,వారి పాట పాడే వారికి మాత్రమే రాజకీయంగా ఎదగనిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు చేసిన ద్రోహానికి తెలంగాణ రాష్ట్రం నేడు ఈ స్థితిలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. రామయంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఇందుకోసం తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు నందారెడ్డి అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి సీనియర్ నాయకుడు వెలుముల సిద్ధ రాములు బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి,చింతల శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి..అభివృద్ధి ప్రగతిని సాధిస్తా





**9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బీమా మల్లేష్**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 05(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డ్ కౌన్సిలర్ గా తనను ఆదరించి గెలిపిస్తే వార్డ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తానని స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బీమా మల్లేష్ స్పష్టం చేశారు. గురువారం వార్డు పరిధిలోని న్యూతిమ్మాపూర్,ఓల్డ్ తిమ్మాపూర్,అమ్మ గార్డెన్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నానని చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కౌన్సిలగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించే సమర్థత,నిబద్ధత ఉన్నాయని ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ,ఆప్యాయతలను మరవలేనని, ఎక్కడికి వెళ్లినాతమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ, సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకే తనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవాదృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని వార్డు ప్రజలు తనను ఆదరించాలని కోరారు. వార్డు పరిధిలోని తిమ్మాపూర్‌లో ప్రజల సౌకర్యార్థం సురక్షిత త్రాగునీరు అందించేందుకు తన సొంత ఖర్చులతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. అర్హులైన వృద్ధులు, వితంతు దివ్యాంగులకు పెన్షన్‌లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. నిరుపేద ఉన్నత విద్యా వంతులకు క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు.



మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని వార్డు ప్రజలు తనను ఆదరించి తన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన మద్దతు దారులు, అభిమానులు,వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించి ట్రాఫిక్ పోలీసులు, టవున్ ప్లానింగ్ అధికారులు చిత్తశుద్ధి,నిజాయితీ చాటుకోవాలి..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్య సర్వ సాధారణంగా మారింది. ఈ మధ్య కాలంలో ఈ సమస్య మరీ ఎక్కువైంది. పెరుగుతున్న షాపింగ్ మాల్స్,వస్త్ర దుకాణాలు షోరూమ్స్ దీనికి తోడు సర్వీసు రోడ్ల అక్రమణలతో వాహనదారుల కష్టాలు షరా మామూలుగా మారాయి. అడుగుతీసి అడుగు బయటపెట్టడం కూడా కష్టంగా మారుతోంది. సర్వీసు రోడ్డులో ఛాయ్ బండ్లు,టిఫిన్ సెంటర్లు పండ్లు కూరగాయలు ఇతర వ్యాపారాలు కొనసాగుతున్నాయి. వీరికి కొందరు చోటామోటా నాయకులు వత్తాసు పలుకుతూ రోజుకు ఇంతా అని చిరు వ్యాపారుల వద్ద మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పురానాపూల్ నుండి గోపి హోటల్,జియాగూడ పోలీస్ స్టేషన్ రోడ్,కమెలా రోడ్,కార్వాన్ పటేల్ హోటల్ సర్కిల్,ఎస్.బి.ఐ పంక్షనల్ సర్కిల్,కార్వాన్ రామ్ సింగ్ పుర సర్కిల్,మొగల్ కా నాలా సర్కిల్,పివి నర్సింమా రావు ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ సర్కిల్,లంగర్ హౌస్ వరకు రోడ్డులకు ఇరువైపుల ఉన్న వాహనాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం నుండి తాళ్లగడ్డ శారదా నగర్ సర్కిల్,గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయం సర్కిల్ మెహిదీపట్నం వరకు రోడ్డులకు ఇరువైపుల ఉన్న వాహనాలను తొలగించాలని తద్వారా ప్రయాణికులకు రహదారి ప్రమాదాలు జరుగకుండా ప్రయాణం సాఫీగా సాగుతోందని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు,ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు ఎలాంటి రాజకీయ నాయకుల వత్తిళ్లకు లొంగ కుండా చిత శుద్ధితో ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు టవున్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో రోడ్డు ఆక్రమణలను తొలగించి,ప్రజల సమస్యలు పరిష్కరించి తమ చిత్తశుద్ధి,నిజాయితీ చాటుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జోరుగా అక్రమ కలప రవాణా

**సూర్య రేఖ న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు**




**ఉమ్మడి ఆదిలాబాద్,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి పరిధిలోని విలువైన టేకు చెట్లను నరికి కలమడుగు గ్రామంలో దాచి పెట్టినట్లు వచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు అక్కడికి వెళ్లి ఆ కలపను పట్టుకొని ఏందని పెల్లి అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. కానీ ఆ కేసులో ఉలుకు,పలుకు లేకుండా 15 నుండి 20 రోజులు గడిచిపోయిన అటవీశాఖ అధికారులపై కొంతమంది ఆరోపణలు అనుమానాలు వ్యక్తం పరిచారు. ఇదే కథనాన్ని సూర్యరేఖ పత్రిక ఫిబ్రవరి ఒకటవ తేదీన అక్రమ కలప రవాణా వాల్టా చట్టానికి టూట్లు అన్న శీర్షికతో కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన అటవీశాఖ అధికారులు హుటాహుటిన అక్రమార్కులను పట్టుకొని బుధవారం లక్షిట్టిపేట కోర్టుకు తరలించగా తీర్పు అనంతరం జడ్జి వారిని 14 రోజుల రిమాండ్ పై లక్షట్టిపేట జైలుకు పంపించినట్లు ఇందనపల్లి ఆటవిశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. నిందితులలో రామడుగు వెంకటేష్,ములుకాల అనిల్,గుజిగంటి ప్రకాష్,మూతి రాజేందర్ లు ఉన్నట్లు ఇందన్ పెల్లి రేంజర్ సత్యనారాయణ తెలిపారు.

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి.**





**రామాయంపేట,ఫిబ్రవరి05 (సూర్యరేఖ)** రామయంపేట అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అన్నారు. గురువారం వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తనను కౌన్సిలర్గా గెలిపిస్తే వాడు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రామయంపేట ఎంతో అభివృద్ధి చెందిందని,కౌన్సిలర్ గా గెలిపిస్తే అధికార పార్టీ నుండి మరిన్ని నిధులు తెచ్చి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రామయంపేట అభివృద్ధి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు నాయకత్వంలో మాత్రమే సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఓటర్లు సహకరించి కౌన్సిలర్గా గెలిపించి ఆదరించాలని ఓటర్లను కోరారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా








**గెలిపించి సేవ చేసే అదృష్టాన్ని ఇవ్వండి..**
**ఓటర్లను గుండెల్లో పెట్టి చూసుకుంటా..ఏ చిన్న సమస్య వచ్చినా వెన్నంటే ఉంటా..**
**పదవ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల మాధవి రమేష్**

**రామాయంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని పదవ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల మాధవి రమేష్ ఓటర్లను కోరారు. గురువారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కౌన్సిలర్ గా గెలిస్తే వార్డులో ఏ చిన్న సమస్య కష్టం వచ్చిన వాటి పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.వార్డులో ఏ చిన్న కష్టం వచ్చినా ముందుంటానని,అభివృద్ధి కూడా అదేవిధంగా చేస్తానని అన్నారు.ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ఓటర్లు తనకు ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు.గెలిచిన తర్వాత కూడా ఓటర్లను తన కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటను ఎప్పుడు కూడా తప్పనని ఆమె అన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి





**కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం..**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**రామాయంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రామాయంపేటలో జరిగిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గురువారం రామయంపేట మున్సిపాలిటీ లోని వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృద్ధి గురించి ఎంత మాత్రం ఆలోచించలేదని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని,అందులో రామయంపేట కూడా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.అభివృద్ధి చేయని,అధికారంలో లేని పార్టీలకు ఓట్లు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించి అభివృద్ధి చేసుకునే మంచి అవకాశం వచ్చిందన్నారు.కేవలం ఓట్లప్పుడే ప్రలోభాలకు గురిచేసి తర్వాత అభివృద్ధికి ముందుకు రాని నాయకులను నమ్మ వద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ, తనపై నమ్మకం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట రామాయంపేట తనకు రెండు కళ్ళు అని చెప్పి ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. కానీ తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.

# మెట్‌పల్లిలో వరుస దొంగతనాల కేసులో ఏడుగురు దొంగల అరెస్ట్

**7గురు నిందితుల అరెస్ట్ 15 తులాల బంగారం,32 తులాల వెండి స్వాధీనం**
**సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల పట్టివేత జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు నిందితులను మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.నిందితుల నుంచి 15 తులాల బంగారం,32 తులాల వెండి,ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మెట్‌పల్లి పట్టణంలో గత జనవరి నెలలో వరుసగా ఆరు దొంగతనాల ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.ఈ వరుస దొంగతనాల కేసులను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని మెట్‌పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్ఐలు కిరణ్ కుమార్,అనిల్,నవీన్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

**ప్రత్యేక బృందాల ఏర్పాటు నిందితుల పట్టివేత**

ప్రత్యేక బృందాలు మెట్‌పల్లి,నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించి,సీసీటీవీ ఫుటేజ్ డాగ్ స్క్వాడ్ ఆధారంగా విచారణ కొనసాగించి నిందితులకు సంబంధించి కీలక సమాచారం సేకరించినట్లు తెలిపారు.విచారణలో భాగంగా మంగళవారం మెట్‌పల్లి కొత్త బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పండుగ రమేశ్,పల్లెపు రమేశ్‌లను సీఐ,సిబ్బంది అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.



వారి వద్ద నుంచి దొంగిలించిన 3.5 తులాల బంగారు పుస్తెల తాడు,ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.పై నిందితులు ఇచ్చిన సమాచారంతో మిగతా నిందితులైన గుంజే గంగాధర్,ఒర్సు గంగమణిలను కూడా అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.గంగాధర్ వద్ద నుంచి 2 తులాల బంగారు పుస్తెల తాడు,1 తులం బంగారు చైన్,గంగమణి వద్ద నుంచి 2 తులాల బంగారు నెక్లెస్,18 తులాల వెండి పట్టా గొలుసులు,నేరాల్లో పాల్గొన్న గైని కిరణ్ వద్ద నుంచి 11 తులాల వెండి పట్టా గొలుసులు పెద్దూరు మల్లేశ్వరి వద్ద నుంచి 3 తులాల వెండి బ్రేస్‌లెట్‌లు,దొంగతనపు సొత్తు కొనుగోలు చేసిన ఇందూరి రాకేష్ వద్ద నుంచి 3 తులాల బంగారు నెక్లెస్,తులం బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మొత్తంగా ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు,32 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.

**సీసీటీవీ, డాగ్ స్క్వాడ్ ఆధారాలతో కేసు ఛేదన**

దొంగతనం కేసును ఛేదించడంలో సీసీటీవీ కెమెరాలు,డాగ్ స్క్వాడ్ ద్వారా కీలక ఆధారాలు లభించాయని,వాటి ఆధారంగానే కేసును విజయవంతంగా ఛేదించామని జిల్లా ఎస్పీ










తెలిపారు.ఈ సందర్భంగా దొంగతనం కేసును ఛేదించిన మెట్‌పల్లి పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి,రివార్డులు అందజేశారు.జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నివాస గృహాలు వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఈ ప్రెస్ మీట్ లో డీఎస్పీ రాములు,మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్,అనిల్,నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట నాగాలాయము మహాశివరాత్రి జాతర కొరకు కోఆర్డినేట్ మీటింగ్



**రాయికల్,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామం రాజ రాజేశ్వర నాగాలయంలో జరుగు మహా శివరాత్రి జాతర తగు ఏర్పాట్లు చేయడం గురించి రాయికల్ మండలంలో గల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం కో ఆర్డినేట్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని మండల ప్రభుత్వ శాఖల అధికారులు,3 గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ ల సూచనలు సలహాలు సూచించారు.ఈ సమావేశంలో రాయికల్ తహశీల్దార్ ఎస్. నాగార్జున్,ఎస్సై సి.హెచ్.సుధీర్ రావు,మెడికల్ ఆఫీసర్ కె.సతీష్ కుమార్ ఆర్టీసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ రావు,కరెంట్ ఏఈ సిహెచ్. రాజేశం ఎంపిఓ సుష్మ,జిపిఓ దశకుమార్,కొత్తపేట సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య,ఒడ్డెర కాలనీ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మూటపెల్లి సర్పంచ్ కీర్తన-రమేష్,3 గ్రామాల పంచాయితీ సెక్రటరీలు ఈఓ ఎం.విక్రమ్,కోరుట్ల దేవదాయ జూనియర్ అసిస్టెంట్ పెడివల్లి నరసయ్య ఆలయ చైర్మన్ దానవేని రాము,ధర్మకర్తలు సత్తన్న,సత్య నారాయణ ముత్యం లక్ష్మి,వెంకట్,పూజారి రాజేశ్వర శర్మ,మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్ యూత్ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,బిఎస్ లత



**జగిత్యాల,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని,గోడౌన్ లోని యంత్రాల భద్రత,సిసి కెమెరాల పనితీరు,సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ బిజెపి అభ్యర్థుల గెలువు కొరకు 8,12 వార్డులలో ప్రచారం

**పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి**





**రాయికల్,ఫిబ్రవరి05 (సూర్య రేఖ) :**మున్సిపల్ ఎన్నికల భాగంగా జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మున్సిపల్ 8వ వార్డ్ అభ్యర్థి మచ్చ నారాయణ,12వ వార్డ్ అభ్యర్థి కల్లెడ చిన్న ధర్మపురికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డులలో తిరుగుతూ ప్రచారం చేస్తూ మాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం చాలా వెనుకబడి ఉన్న రాయికల్ పట్టణాన్ని సుందరంగా అభివృద్ధితో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ప్రభుత్వం పింఛన్లు మంజూరి చేస్తే అందులో ఇంతవరకు రానివారికి తప్పనిసరి పింఛన్లు గెలిచిన తర్వాత మా పాలకవర్గం తప్పనిసరిగా ఇప్పిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, రాయికల్ మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి రాయికల్ ఇంచార్జ్ ముత్యం రెడ్డి,రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ సీనియర్ నాయకులు పడాల తిరుపతి తాళ్లపల్లి శ్రీరామ్ రాజశేఖర్ సుమన్ వినోద్ స్థానిక వార్డ్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీలో రాజేంద్రనగర్ బిజెపి నాయకుల ప్రచారం








**రాజేంద్రనగర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు పనిచేయాలని రాజేంద్రనగర్ బిజెపి నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపాలిటీలోని వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండాలని అన్నారు.ఈ మేరకు పార్టీ శ్రేణులు స్థానికంగా అందర్నీ కలుపుకొని తిరుగుతూ బిజెపి ఓటు బ్యాంకును పదిలం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రతి కార్యకర్త బూతు స్థాయిలో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాబువాలి మాజీ ఎమ్మెల్యే రత్నం,డిస్ట్రిక్ట్ చేవెళ్ల ఇంచార్జ్ మల్లేష్ యాదవ్,స్టేట్ ఓబీసీ మోర్చా సత్యనారాయణ ముదిరాజ్,జిల్లా ఎగ్జిక్యూటివ్ సబదా విజయకుమార్ జిల్లా ఐటీసెల్ కన్వీనర్ చేడం వెంకటరమణగుప్తా,అసెంబ్లీ ఓబీసీ సెల్ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా 5 మున్సిపాలిటీల ఎన్నికలకు పోలింగ్ కు కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి



**- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**జగిత్యాల,ఫిబ్రవరి05(సూర్య రేఖ)** :మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్ జగిత్యాల సిరిసిల్ల పెద్దపెల్లి కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్ కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. జిల్లాలోని 5 మున్సిపాలిటీల పోలింగ్,కౌంటింగ్ కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఇందుకుగాను స్పెషల్ ఆఫీసర్లు,నోడల్ అధికారులు,కావలసిన సిబ్బందిని నియమించామని తెలిపారు.రెండవ రాండమైజేషన్ పూర్తిచేశామని తెలిపారు.5 మున్సిపాలిటీలో జరుగు ఎన్నికలకు అవసరమైన పోలింగ్,కౌంటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన సిబ్బందికి పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించు విధులపై తగిన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు అన్నివిధాలుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో జరగనున్న ఎన్నికలు పోలింగ్ ల కొరకు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా,సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ లను గుర్తించి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్,జగిత్యాల కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్ రెడ్డి శ్రీనివాస్,జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి,నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ హత్య..న్యాయవ్యవస్థపై దాడి









**పోలీసుల వైఫల్యంతోనే యువ న్యాయవాది హత్య..**
**న్యాయవాది స్వప్న హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి..**
**రాజేంద్రనగర్ న్యాయవాదుల డిమాండ్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి05(సూర్య రేఖ)** :స్వప్న హత్య కేసులో చేదించడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు న్యాయవాదులు మండిపడ్డారు.పోలీసుల నిర్లక్ష్యం కారణంగా స్వప్న హత్య కేసు నీరుగారిపోతుందని మండిపడ్డారు.ఈ మేరకు రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్ పల్లి జాతీయ రహదారిపై కోర్టు న్యాయవాదులు ధర్నా నిర్వహించారు.ఈ మేరకు పోలీసుల తీరును వారు ఖండించారు.స్వప్న హత్య కేసులో గత మూడు వారాలుగా పరిష్కరించడంలో ఎందుకు వైఫల్యం చెందుతున్నారని ప్రశ్నించారు.న్యాయవాదిని తన సొంత అన్నని దారుణంగా హత్య చేశాడని ఆరోపించారు.ఈ హత్యకు గల కారణాలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు ఇప్పటివరకు కొలిక్కి రాలేదని మండిపడ్డారు.పోలీసుల వైఫల్యం కారణంగానే చేవెళ్ల యువ న్యాయవాది స్వప్న తన సోదరుడి చేతిలో హత్యకు గురైందని వారు ఆరోపించారు.న్యావాదులకే రక్షణ కల్పించలేని పోలీసులు..సాధారణ పౌరులకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు.న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులంతా ధర్నాలు నిరసనలు తెలుపుతున్న ఇప్పటివరకు నిందితులను శిక్షించడంలో వైఫల్యం ఎందుకు అని మండిపడ్డారు.ఇప్పటికైనా నిందితులను అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.స్వప్న హత్య కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని,అది న్యాయ వ్యవస్థపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. ప్రజల పక్షాన కోర్టుల్లో వాదించే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని, ఒక మహిళా అడ్వకేట్‌ను హత్య చేయటం సమాజం విఫలమైందనడానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను తీసుకురావాలని తద్వారా న్యాయవాదులకు వృత్తిపరమైన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.స్వప్న హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించి నిందితులకు ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.యాదయ్య,జనరల్ సెక్రటరీ జి.బందయ్య,మాజీ అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి,రవికాంత్ రెడ్డి,జి రాజేందర్ కోరని వర ప్రసాద్,ఫ్లోరెన్స్ శ్రావణి వినోద సునీత భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

**7 మందిపై కేసు నమోదు**
**- రూ.10 వేల నగదు స్వాధీనం**



**దామరగిద్ద,ఫిబ్రవరి05(సూర్య రేఖ)** :గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై దామరగిద్ద పోలీసులు,టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్త దాడి చేశారు.అందులో ఏడు మందిపై కేసు నమోదు చేశారు.వివరాల ప్రకారం..దామరగిద్ద మండలం విటాలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులపై దామరగిద్ద పోలీసులు,టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడు మంది వ్యక్తులను పట్టుకుని,వారి వద్ద నుంచి నగదు రూ.10 వేలు,52 ప్లేయింగ్ కార్డులు,6 మొబైల్ ఫోన్లు,12 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిలో గూడెపు ఆంజనేయులు,రుద్రారం వెంకటరెడ్డి,బ్రహ్మయ్య,మేకలి చెన్నప్ప,ముక్కిడి తిరుపతి,విజయ్ కుమార్,బోయ నగేష్ లు పట్టుబడ్డారని తెలిపారు.ఈ మేరకు వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

## దామరచెరువులో ప్రజా బాట కార్యక్రమం..

**గ్రామంలో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు.**



**రామాయంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో విద్యుత్ అధికారులు గురువారం పర్యటించడం జరిగింది.ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యుత్ సమస్యలపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఓవర్ లోడ్ పడుతున్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించడం,రోడ్డు మధ్యలో,ఇండ్ల పక్కన షిఫ్టింగ్ పోళ్లను గుర్తించడం జరిగింది.అలాగే గ్రామంలో అవసరం ఉన్న విద్యుత్ పోల్లు మిగతా వాటిని పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఏడి ఆదయ్య,ఏఈ తిరుపతిరెడ్డి,లు సూచించారు. అలాగే గ్రామంలో అదనంగా కొన్ని విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయని,కొన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు రోడ్డు పక్కనే ఉండడం వల్ల కొంత సమస్య ఉందని,ఈ సమస్య పరిష్కారానికి సహకరించాలని పంచాయతీ పాలకవర్గం సభ్యులు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టంకరి గీతాంజలి డానియల్,ఉప సర్పంచ్ పిట్ల నరేష్,లైన్ ఇన్స్పెక్టర్ సుమంత్, లైన్మెన్ రాజు, పాలకవర్గం వార్డు సభ్యులు ఉన్నారు.

## క్యాతన్ పల్లి పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈనెల 11న తారీఖున జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం రామకృష్ణాపూర్ లోని పలు పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య పద్దతిలో ఓటు వేసేలా ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ లలో పటిష్ఠమైన పోలీస్ బందోబస్త్ ను ఏర్పాటు చెయ్యాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,మందమర్రి సీఐ పర్స రమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాంబేకాలనీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుభోదయం కార్యక్రమం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి భారత రాష్ట్ర సమితి చొరవతో పనిచేయడం జరుగుతుందని ఆ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...శుక్రవారం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు శుభోదయం కార్యక్రమాన్ని డివిజన్ పరిధిలోని వాంబేకాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్యలపై భగ్గుమన్న వెల్మ సంఘం

**రాయికల్ విలేకరుల సమావేశంలోవెల్మ పై కక్ష సాధింపు తగదు**



**రాయికల్,ఫిబ్రవరి05(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వెల్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్మ సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని కులాల, సామాజిక వర్గాల,ప్రజలను సమానంగా చూస్తానని ప్రమాణం చేసి ముఖ్యమంత్రి కాగా రాజ్యాంగబద్ధంగా ఆయన చేసిన ప్రమాణాన్ని తరుచుగా విస్మరిస్తూ వెల్మ కులం మీద విరుచుక పడుతూ వెల్మలపై కాక్ష్య సాధింపుకు దిగుతున్నారని వ్యక్తులతో రాజకీయ వైరుధ్యాలు ఉంటే ఆ వ్యక్తులతో చూసుకోవాలి కానీ పదేపదే వెలమ కులాన్ని దూషిస్తూ వ్యాఖ్యలు చేయడం వలన మా మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే ఊరుకోం అని కాంగ్రెస్ పార్టీలో ఉన్న వెల్మ నాయకులు ఆలోచించి రేవంత్ రెడ్డిని గట్టిగా నిలదీయాలి అని ఇకనైనా మంచి బుద్ధిని నేర్పాలని హితువు పలికారు. ఆయన రావుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకుపోయి ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకునేలా చేయాలని సూచించారు. ఇకనైనా ముఖ్యమంత్రి తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికలల్లో వెల్మల సత్తా ఎందో చూపిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ వేల్మ జాతిలో పుట్టి తెలంగాణ రాష్ట్రం రావడానికి చేసిన కృషి వలన ఆయనను జాతిపితా అని అభిమానులు గౌరవంగా సంబోధిస్తే మీకు వచ్చిన భాధ ఎంది అని ప్రశ్నించారు. పదేపదే వెల్మ జాతిని కించపరుస్తూ ఉంటే చట్టపరంగా న్యాయబద్ధంగా వెళ్లేందుకు కూడా వెనుకడుగు వేయమని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల రాజేశ్వర్ రావు,దుగ్యాల విద్యాసాగర్ రావు యాచమనేని శ్రీనివాసరావు,సంతోష్ రావు జకిలేటి హరీష్ రావు,జకిలేటి రాజశేఖర్ రావు ప్రశాంత్ రావు,యాచమనేని కిరణ్ రావు,లక్మణ్ రావు దాసరపు వేణు రావు,కరుణాకర్ రావు దుగ్యాల రమాపతి రావు,దుగ్యాల శ్రీనివాస్ రావు,సాగర్ రావు,రత్నాకర్ రావు మండల వెలమ సభ్యులు పాల్గొన్నారు.

# మాటలు చెప్పను..అభివృద్ధి చేసి చూపిస్తా

**బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు ఖబడ్దార్..పిచ్చి మాటలు మానుకోండి ‘**

**అభివృద్ధి పనులను ప్రారంభించిన బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**అభివృద్ధి చేశాం,మళ్లీ గెలుస్తాం..**







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన జలమండలి మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…ప్రజలకు మెరుగైన మాలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా నాణ్యత పాటించకపోతే సదరు కాంట్రాక్టర్ పర్యవేక్షించాల్సిన అధికారులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. గతంలో పరిపాలించిన నాయకుల సాకు మాటలు చెప్పనని అభివృద్ధి చేసి చూపిస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి చురకలు అంటించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చిన మాటలు మాట్లాడటం మానుకోవాలని అన్నారు. తాను మాటలు చెప్పానని,చేసి చూపిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోదా పాండుయాదవ్, రావుల భాస్కర్,సంతోష్ గౌడ్,బుచ్చి రెడ్డి, దయానంద్ సతీష్ శివరాజ్ రవి మల్లికార్జున్ చెన్నప్ప సదానంద్ సంజు యాదగిరి లడ్డు, బుగ్గయ్య,ాగన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్,కాంగ్రెస్ దొందు దొందే

**ఒకరినొకరు దూషించుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం..**

**రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి…..**

**బిజెపి నాయకుడు నందారెడ్డి**





**రామాయంపేట,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** రాష్ట్ర అభివృద్ధి విషయంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ దొందు దొందే అని బిజెపి జిల్లా నాయకుడు నందా రెడ్డి అన్నారు. గురువారం రామాయంపేట ఎనిమిదవ వార్డులో మున్సిపల్ వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఆర్భాటంగా కొత్త జిల్లాలు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేశారే తప్ప అక్కడ కనీస వసతులు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్నారు. మెదక్ నియోజకవర్గంలో మున్సిపాలిటీలు, గ్రామాలు అభివృద్ధి కాకపోవడానికి ప్రధాన కారణం టిఆర్ఎస్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామయంపేటకు రెవిన్యూ డివిజన్ తెచ్చామని గొప్పలు చెప్పి ఇప్పటివరకు డివిజన్ కార్యాలయం, ఆర్డీవో,సిబ్బంది ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోతుందని అన్నారు. ప్రతిరోజు ఒకరినొకరు దూషించుకోవడం తప్ప అభివృద్ధి విషయంలో ముందుకు రావడం లేదన్నారు. బిజెపి మాటల పార్టీ కాదని చేతల పార్టీ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కోరారు. బిజెపిలో ఉండే ప్రతి కార్యకర్త, నాయకులు సేవ చేయడానికి ముందుంటారని ఆయన అన్నారు. బిజెపి ఎల్లప్పుడు అభివృద్ధి గురించే ఆలోచించే పార్టీ అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దని ఈ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆయన కోరారు.

## ఈ నెల 6,7 తేదీలలో సి.ఎం.కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు..

**జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంతరెడ్డి**



**మంచిర్యాల,ఫిబ్రవరి05 (సూర్యరేఖ)** సి.ఎం. కప్ -2025 పోటీలలో భాగంగా ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో మినీ క్రీడా మైదానం,బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రధానమంత్రి శ్రీ టి.జి.ఆర్.జె.సి.-తాళ్లగురజాలలో ఈ నెల 6వ తేదీన,మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఈ నెల7వ తేదీన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ యోగా చెస్ బ్యాడ్మింటన్ క్యారమ్స్,కరాటే ఆటలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు తమ నమోదు స్లిప్,నిజ ఆధార్ కార్డుతో సకాలంలో హాజరుకావాలని ఆలస్యంగా వచ్చిన క్రీడాకారులకు అనుమతి ఉండదని తెలిపారు.

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలి..

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**



**మంచిర్యాల,ఫిబ్రవరి05(సూర్యరేఖ)** జిల్లాలో చదువుతున్న షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కలముల విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల నమోదు వేగవంతం చేసి 100 శాతం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసే విధంగా వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలను మీ సేవా కేంద్రాలలో నమోదు వేగవంతం చేసి 2 రోజులలో తహసిల్దార్ కార్యాలయాలలో జారీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల పేరిట బ్యాంకు ఖాతాలను తెరిపించాలని,విద్యార్థుల ఆధార్ కార్డులను బయోమెట్రిక్ అప్ డేట్ చేపించి బ్యాంకు ఖాతాలకు మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేపించాలని తెలిపారు. వివరాల నమోదు ప్రక్రియ 3 రోజులలో 100 శాతం పూర్తి చేసే విధంగా సంక్షేమ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని వార్షిక పరీక్షలకు హాజరయ్యే10వ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సకాలంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు ప్రశాంత్, ధర్మానంద్ గౌడ్,షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 48 గంటల నిబంధన తూ.చా. తప్పకుండా పాటించాలి..

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఫిబ్రవరి05 (సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని,సభలు, సమావేశాలు ర్యాలీలు మీడియా, ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని స్వేచ్ఛాయుత, పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.



# సందేశంతో సుమతీ శతకం

అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సుమతీ శతకం' నేడు ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. ఎం.ఎం.నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నది. ఈ సందర్భంగా గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సకుటుంబ కథా చిత్రమిదని, వినోదానికి పెద్దపీట వేశామని హీరో అమర్దీప్ చౌదరి అన్నారు. ఈ కథలో అంతర్లీనంగా చక్కటి సందేశం ఉంటుందని దర్శకుడు ఎం.ఎం.నాయుడు పేర్కొన్నారు. అందరికి అందుబాటులో ఉండేందుకు సింగిల్ స్క్రీన్స్‌లో 100, మల్టీప్లెక్స్‌లో 150 రూపాయలుగా టికెట్ ధరలను నిర్ణయించామని నిర్మాత తెలిపారు. టేస్టీ తేజ, మహేష్ విట్ట, జేడీవీ ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, రచన-దర్శకత్వం: ఎం.ఎం.నాయుడు.

# రియా చక్రవర్తి రీఎంట్రీ



బాలీవుడ్ హీరో సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ప్రేయసి రియా చక్రవర్తి జైలు జీవితాన్ని గడిపారు. అయితే సుశాంత్ ఆత్మహత్య విషయంలో రియా చక్రవర్తికి ఏం సంబంధం లేదని తీర్పు వెలువరిస్తూ గత ఏడాది సీబీఐ కేసును మూసి వేసింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా బాలీవుడ్‌లో రీ ఎంట్రీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది రియా చక్రవర్తి. చివరకు నెట్‌ఫ్లిక్స్ ఫ్యామిలీ బిజినెస్ వెబ్ సిరీస్‌లో అవకాశం దక్కించుకుంది. ఇటీవలే ఈ సిరీస్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రియా చక్రవర్తి సోషల్‌మీడియాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఏడేళ్ల విరామం తర్వాత తిరిగి కెమెరా ముందుకు రావడం ఆనందంగా ఉందని, ఈ క్షణాలను నమ్మలేకపోతున్నానని, కెరీర్ ముగిసిపోతుందనుకునే తరుణంలో తన ధైర్యమే కాపాడిందని రియా చక్రవర్తి పోస్ట్‌లో పేర్కొంది.



# ఉదయ్‌పూర్‌లో పెళ్లి

## 26న విజయ్-రష్మికల వివాహం

గత ఏడాది అక్టోబరులో విజయ్ దేవరకొండ రష్మికా మందన్నాల నిశ్చితార్థం జరిగినప్పట్నుంచి వీరి వివాహ తేదీ ఎప్పుడు? అనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నెల 26న ఈ ప్రేమికులు... భార్యాభర్తలు కానున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వీరి పెళ్లికి వేదిక కానుంది. ఇంకా 20 రోజులే ఉన్నందున ఇటు విజయ్ అటు రష్మిక కుటుంబ సభ్యులు జోరుగా పెళ్లి పనులతో బిజీగా ఉన్నారు. ఇరువైపు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరగనుంది. అలాగే హైదరాబాద్‌లో మార్చి 4న సినీ, రాజకీయ ప్రముఖులు, ఇతర సన్నిహితుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇక గతంలో 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల్లో విజయ్‌రష్మిక జంటగా నటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. తాజాగా వీరి కాంబినేషన్‌లో మూడో సినిమాగా 'రణబాలి' రూపొందుతోంది. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది.

# అలా జరగాలని కోరుకోండి!

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మలతో ముడిపడిన ఈ కథలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా దీపికా పడుకోన్ నటిస్తున్నది. కీలకమైన అతిథి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ భామ ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని వార్తలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది మృణాల్ ఠాకూర్. అల్లు అర్జున్-అట్లీ ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతున్నది? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మృణాల్ బదులిచ్చింది. 'నిజంగా నేను ఆ సినిమాలో నటిస్తున్నానా? అలాంటి అద్భుతం జరగాలని మీరు ప్రార్థించండి. ఒకవేళ ఈ వార్త నిజమైతే మనందరం సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ కాస్త వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. దీంతో ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో మృణాల్ ఠాకూర్ ఇంకా ఖరారు కాలేదని, ఇప్పటివరకు వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని తేలిపోయింది. అయితే రెండో నాయిక పాత్ర కోసం జాన్వీకపూర్‌తో పాటు మృణాల్ పేరును చిత్ర బృందం పరిశీలిస్తున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.



# హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు: ఆనంద్ దేవరకొండ



"నటీనటులకు తొలి సినిమా ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అలాగే యూనిట్ కష్టం కూడా తెలుసు. అందుకే 'శ్రీ చిదంబరంగారు' ఈవెంట్‌కి వచ్చాను. ఈ మూవీ టీజర్ ఎంతో నచ్చింది. హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు. జనాలకు నమ్మకం కూడా ఇవ్వాలి. ఈ సినిమా ఇంటెన్షన్ అదే. ఈ మూవీలో హీరో పాత్ర చేయడం చాలా కష్టం. కానీ, వంశీని చూశాక ఎంతో కన్విన్సింగ్‌గా అనిపించింది. ఇలాంటి సినిమాలను మన ప్రేక్షకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరంగారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నంది పాటి నేడు విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకకి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల అతిథులుగా హాజరై, 'శ్రీ చిదంబరం గారు' సక్సెస్ అవ్వాలని ఆకాంక్షించారు. వంశీ నంది పాటి మాట్లాడుతూ "ఇన్‌సెక్యూరిటీని దాటి జీవితంలో ఎలా ఎదగాలి అనేది ఈ చిత్రకథ. అన్నీ కోల్పోయాం అనుకునేవాళ్లకు స్ఫూర్తి, ధైర్యం నింపే సినిమా ఇది" అని చెప్పారు. "హీరో కావాలనే నా కల 'శ్రీ చిదంబరంగారు'తో నెరవేరింది" అన్నారు వంశీ తుమ్మల.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,